# కొంటె మరదలు - కోతలరాయుడు

## రుద్రాభట్ల నరసింగరావు

ఫాల్గుణమాసం, మిట్టమధ్యాహ్నం. తారు రోడ్డుమీద కాళ్ళీడ్చుకుంటూ వస్తున్నాడు కోదండరామారావు. 'పీ స్కేల్లో హెచ్చుదలం, మేనేజిమెంటు తనని ఉసురుపెట్టడం'— ఈ ఆలోచనతో అతని బుర్ర కొలిమిలాగయింది. ఈ వేడి గాడ్పులు, అవడచే కొలిమివల్లనే అనిపించింది.

కొంచెం చేరువలోగానే కొంటె మరదలు పుష్పవతి కనిపించింది. భయపడ్డాడు. పిల్లితన గతి — అనగా నడకలో తడక కట్టగా ఏర్పడిన దాగరంత భూభాగం — చేరుకున్నాడు.

కాని అతను భయపడినది జరగక మానలేదు. పుష్ప తుపానులా వచ్చింది.

'ఏంటి బావా నీకింత లోభితనం! మూడుకాళ్ళకి మొహం చూసుకుని రిక్షా చేయించుకోక ముచ్చెమటలు కక్కుకుంటూ వస్తావా?' అని తల ఎగరేస్తూవుంటే ఆమె వాల్జడ అతనికి తగిలే ప్రమాదం వెంట్రుకవాసిలో తప్పిపోయింది.

'చెమటలా; అబ్బే ఎంతేదే!' అని కంగారుగా ముఖం తుడుచుకోబోయి చొక్కాని పాడు చేసుకున్నాడు.

అతని అవస్థకి నవ్వాలి. కాని జాలిగుండె జతగాలు ఆ పని చెయ్యలేకపోయింది

'అదికాదు బావా నువ్వు గోచిలో ముడి వెయ్యడం, కోతలు కొయ్యడం మానితే గాని—' అని సగం అభినయించి, ఆ పటంలో '—నిన్ను పెళ్ళి చేసుకోనని' మిగతా భావాన్ని ప్రకటించింది పుష్ప.

మాటలు పెడితే అయినా తనతో పెళ్ళికి పుష్ప మొగ్గుతోంది. బొగ్గులా మాడిపోయి పుస్తె శర్మ అయిపోయాడు.

తెలుగుదేశంలో మేనరికాలు ఓ ఆచారం. వాళ్ళా మగవాళ్ళకి తొలిచూలయినా లేక ముందే నిశ్చయించడానికి ఒడంబడిక చేసుకుంటారు. ఒకరి మగపిల్లవాడికి రెండోవారి ఆడపిల్లని 'రిజర్వ్' చేసుకుంటారు. కాని శర్మ పుష్పల విషయంలో మట్టుకు ఆ ఆచారం తారుమారైంది 'నేనా దొంగ భయ్యడికి ఇవ్వను' అని ఆమె తండ్రీ 'నేనా రణపెంకిని ధనేమా భో... నాగమ్మకి చేసుకోనని' వరుడి తల్లి బిగుసుకు కూర్చున్నారు.

కాని వాడికి మరదలు మీదే మనసు అంగుళే. దాని పెద్దలు మాటెలా వున్నా, పుష్ప అయినా మనసులో అంటకని పెడితే — ఆడవాళ్ళప్పుడూ ఒంగా చూస్తారు గనుక ఒకంటే కనిపెట్టినట్టనీ, అదీగాక వాళ్ళు రెండుకళ్ళతో మనని కనిపెట్టడం ఆరంభిస్తే మగవాడు సన్యాసం పుచ్చుకోవలసిందే అని శర్మగారి అంతరంగంలోని అభిప్రాయం — అని పదివేలనుకుంటాడు.

అందుకే పుష్ప ఆ భావాన్ని సూచించగానే ఉబ్బిపోయి, 'ఓ అదెంతసేపు! నేను గోచీలో ముళ్ళువేసే రకాన్ని ఏ పిసినిగొట్టు వెధవ అనగలడు? రాబడి లేదుగాని, ఉంటే ఓ పెద్దకంపెనీ డైరెక్టరులా ఖర్చుపెట్టేదును. ఇక కోతలంటావా, జన్మ ఎత్తి ఒక్క అబద్ధం ఆడి ఎరగనని నన్నెరిగిన ఎలాంటి యమకోతలరాయుడైనా రాసిస్తాడు' అన్నాడు పిడికిలితో ఎడమ అరచేతిలో కొట్టి మరీ.

పకాలున నవ్వింది పుష్ప — 'భలే పాత్రులు బావా నీకు పిసినిగొట్టు, కోతలరాయుడు — యముకో.. హ...హ...హ...'.

'మీ ఆడవాళ్ళతో ఇదే తంటా Frailty thy name is woman! అని వూరికే అన్నాడా షేక్స్పియర్?'

పుష్పకి భయం వేసింది. ఎప్పుడు ఇక్కడికి వచ్చినా బావ కొటేషనకి సందర్భశుద్ధి లేకపోయినా విసిరేస్తూవుంటాడు! ఒకసారి అందుకున్నాడా ఇంక అతనేం మాట్లాడినా ఏదో పుస్తకంలోని ముక్కే రాలుతుందనేది న్యాయం.

అందుకే కాస్త సానుభూతి కనబరుస్తూ 'ఎంత కాలా ఎక్కువగా ఉంది కదు బావా?' అనడిగింది బావ తన కోపం నాస్తాల్ని కాస్సేపు పాదిలో వుంచి మనసువిప్పి మాట్లాడతాడేమో అని ఆశించి.

శర్మ నిట్టూర్పు కుర్చీలో కూలబడుతూ 'మిల్టన్ చెప్పినట్లు — జీవితం పూలపాన్పు కాదు—' అన్నాడు.

'కాదులే — కొటేషన్ల కంకరగుట్ట!' అని చివాలున లేచి వంటింట్లోకి పోయి కాఫీ కుంపట్లో కాయికిరసనాయిలు పోసి అంటించింది.

పుష్ప 'మూడ్'లు పగుగ త్తేతోంద రంగులు. సహజంగా అల్లరిపిల్ల. ఒక్కొక్కప్పుడు యింతలోనే కోపం వచ్చేస్తుంది. మరొకప్పుడు బావ కోతలు గంటలకొద్దీ వింటూ నవ్వుతూ కూర్చుంటుంది. ఆ గులాబీ ముఖంలో నవ్వు ఆ పెదవుల అంచుల్లో వికాసం చేసే ఎర్ర మబ్బుల్లో ఎప్పుడు కనిపించి మాయమవుతుందో చంద్రవంకలాంటిది. వెర్రిబాగుల శర్మకి ఈ నవ్వు పోయినే గాని, తనకోతలకి నవ్వుకుంటూందేమో అనే అనుమానం తోచి ఉసూరుమోము తనం కలిగేదు. బావ బలహీనతలకి ఆమె చెప్ప చికాకు పడుతుంది. కాని ఆమెకే తెలియని ఏదో ఆకర్షణ బావలో. అతన్ని తను పెడసాడితే ఏమయిపోతాడో అనే బెంగ ఆమెలో.

అతని చేసుకుంటానని లోగడ పుష్ప తండ్రితో చెప్పినప్పుడు 'వల్లకాదు వాణ్ణి కట్టుకోవడం ఉరిపోసుకోవడమే' అని గదమాయించాడు తండ్రి.

'అలా అయితే ఉరిపోసుకుంటాను.'

'ఆ!!' అని కళ్ళనీ నోటినీ రెండు ఆశ్చర్యార్థకాల్లాగ సాగదీసి నిలబడిపోయాడు ఒక్కగానొక్క పిల నోట ఆమాటరాగానే.

'అనగా, బావని పెళ్ళి చేసుకుంటాను.' కొంటెచూపులో మాధురిగా సిగ్గు చిలకించింది పుష్పవతి.

నవ్వకుండా ఉండలేకపోయాడు తండ్రి. అయినా గంభీరంగా ముఖం పెట్టి అంతు వేశాడు:—

'ఆ సమాచారం వాళ్ళింటికి వెళ్ళకేం?'

'అలాగే' అంది. 'ఎం వెళ్ళకేం? వెళ్ళా' అనుకుంది లోపల...

కాఫీ కలుపుతూ వింటోంది గదిలో బావకీ మేనత్తకీ జరుగుతున్న మాటలు.

'జీతాలు — కోతిసక్కటు — మూడేళ్ళ సర్వీసు — ఒక ఇంక్రిమెంటు రావాలి — మేనేజిమెంటు దగా—' మండిపడుతూ బావ యిచ్చిన ఉపన్యాసంలోని కొన్ని మాటలివి.

'కలికాలం — దేవుడు లేడూ — కాయిలం పిల్ల—' వంటి మేనత్తగారి మార్కు పలుకులు.

ఉన్నాడు దేవుడు వేతన నిర్ణాయక సంఘాల్లో.

'పి. ఇ. ఓ. కి కౌగిలం పెడితే మూణ్ణెల్లో పని జరుగుతుంది. కాని ముప్పయ్యేళ్ళు నెగుసురావాలి యింకో స్కూటర్—'

'అయ్యో వోడు వయవా ఆ నక్కరెబరీ లాటి వాడితో పేచీలు పడలేం—'

వాళ్ళుపోని అనగానే బావకి కాఫీ పట్టుకు వెళ్ళింది పుష్ప.

'చూశావా పుష్పా యీ అన్యాయం?—' అని గ్రామఫోను రికార్డు మళ్ళీ వేయబోయాడు.

యిచ్చి వెళ్ళినట్టుంది.

పుష్ప వుదాసీనతతో మరింత కృంగి పోయాడు శర్మ.

ఆ వేళ పుష్ప తండ్రికూడా వచ్చాడు. ఊళ్ళోనే అయినా అతనిక్కడికి రావటం అరుదు.

కాఫీ యినా కడుపుకో నియ్యాక మామయ్యని కూర్చో బెట్టి ఏ స్తరం విప్పాడు శర్మ.

'...ఓ ఐదు రూపాయలు పోతే అంత బాధపడమనుకో. కాని ఏడాదికి అరవై చొప్పున ముప్పయ్యేళ్ళకి పద్దెనిమిది వందలు పోతా గుంటే నా వంట ప్రాణాలంటాయా? ఆలోచించు మామయ్యా, పద్దెనిమిది వందలంటే—'

ఆరగించబట్టి ధరిస్తున్నాడు. సంభావన మార్గాలని తింటూ పడుతూ పుష్ప తండ్రి—

'అదేమిట్రా మీ అమ్మ అలా నీరసించి పోతోంది. యే డాక్టరుకయినా వోసారి చూపించలేక పోయావు?' అన్నాడు.

'ఎవరికో చూపించడం ఖర్మమేం? ఆ మధ్య డాక్టరు నాగేశ్వరరావుగారు వెళ్ళు రోజూ మనింటికి కారుమీద వచ్చి అమ్మని చూసి ఇంజక్షన్లూ మందులూ ఇచ్చి వెళ్తుండే వారు. కాలేజీ జమీందారుగారి పిల్లలు నా దగ్గర చదువుకుంటున్న వాళ్ళే గనక. ఆ కానో పాకనబడ అమ్మకిలా వుందని తనకి తెలిసిందని ఏ మందులు కొనిచ్చి వచ్చినా విజయా మెడికల్ స్టోర్సులో తన కౌంటా వుంచి తీసుకోమని బలవంతం చేశారు. అఫ్ కోర్స్, మనం చాల వరకు డబ్బు పెట్టే కొనాల్సొం అనుకో. కాని అమ్మే నాకీ ఇంగ్లీషు మందులూ, సూది పోటూ వొద్దు మొర్రో అని గోలపెట్టింది. ఇక చేసేది లేక మానిపించేశాను డాక్టరుగారిని.'

'ఆయన కన్సల్టింగ్ ఫీజు ఎంతో వుండేదు. బావ తింటలుపడి నెల నెల నిలవచేసే పాటే.'



# కొంటెమరదలు - కోతలరాయుడు

'అఫ్‌కోర్స్ ఆయన గొప్ప డాక్టరు. మన లాంటి వాళ్ళు ఇచ్చే ఫీజు అసలాయనకి లెక్కలోనిది కాదు. కాని మా యిద్దరిమధ్యా ఉన్న గొప్ప స్నేహభావం చేతనూ—'

'నువ్వు మేనత్త కొడుకువి కావడం చేతనూ—'

'ఎవరికి?' నొసలు చిట్లించాడు శర్మ.

'నాకు!'

పుష్ప తండ్రి లోలోపల నవ్వుకున్నాడు. అనార్యయి ఈ దద్దమ్మకి కమ్మలు కడుతోంది. ఇక వీడితో పెళ్ళి కష్టపడుతుందా వెర్రిగాని!

స్కూలుకి సెలవు ఆరోజు. అంటే బావ ఇల్లు కదలడని పుష్పకి తెలుసు. ఇంటికెవ్వరైనా రా భయం—బావ వాళ్ళని పట్టుకు వంచుతాడు—తన మూడేళ్ళ సర్వీసూ, ముసలి సెక్రటరీ పాపానికి ఒడిగట్టడం, ముందు తన ముప్ఫయి ఏండ్ల సర్వీసులో దీని ప్రభావం—వీటిమీద.

పుష్పకి పెద్ద చికాకు వేసింది. దొడ్లోనికి పోయి పనసచెట్టుకింద కూర్చుని ఆదిపర్వం చాటున 'అబ్బాయి—అమ్మాయి' పెట్టుకుని చదువుతోంది.

ఇక్కడకూడా ఆమెకి 'భద్రత' లేకపోయింది. ఎప్పుడు చేరాడో ఆమె వెనక 'ఏది చదువుతున్నావేమిటి? టాగూరు పుస్తకం ని చదవక?' అన్నాడు శర్మ.

'తే బావా చదువుతాను.'

'ఇప్పుడెక్కడ దొరుకుతుంది? నిఘుడు లైబ్రరీ తాలూకు రెండు వాల్యూములూ చదవడానికి పుచ్చుకుని తిరిగి యివ్వలేదు. స్థానిక గ్రంథాలయసంస్థ చెయిర్మన్ నా స్నేహితుడేకదూ. అదీగాక కేటలాగులోని కెక్కిన తర్వాత ఆ పుస్తకాలు ఎలా పోయినా మన లైబ్రేరియను లంత పట్టించుకోరు...'

'అయితే ఆ పుస్తకం నీ దగ్గర వుందన్నమాట ఇప్పుడు?'

'లేదనే చెప్పవచ్చేది. అమెరికాలో చదువుతున్న మా పినతండ్రి సవతికూతురు వసుంధర లేదూ?'

'మావయ్యగారికి లేని "సవతి పోరు" మీ పినతండ్రి కెక్కడినుంచి వొచ్చింది చెప్మా?' అని గడ్డంమీద వేలుంచుకుని సుందరని కళ్ళతో ఆలోచనలో పడిపోయింది పుష్ప.

'ఏదో కొంచెం దూరపు చుట్టరికం లెద్దూ. చెప్పవచ్చేదేమిటంటే ఆవిడ పెళ్ళిలో ఆవిడకి రెండుభాగాల పుస్తకమూ ప్రెజెంట్ చేసేశాను.'

'పాపం, పోనీ ఇప్పుడు మరొకటి కొను.'

'అబ్బో దాన్ని కొనడం మనతరమా! షేక్స్పియరన్నట్టు ధనమూలమిదం జగత్. జీతాలు రవ్వంత పెరుగుతాయని కొంచెంత ఆశతో వుంటే—'

'కొంచెంత ఆశ రవ్వంతయిపోయి, రవ్వంత జీతాలు పెరగడం ఆశకి అనులోమాన పాతంలో తగ్గిపోయి—'

'నీ కన్నీ వేళాకోళం వే' అన్నాడు కొంచెం చిన్నబుచ్చుకుంటూ. 'డబ్బువిలువ కష్టపడి సంపాదించేవాడికి తెలుస్తుంది. లాభాలు బాగా కొడుతున్న ఏదైనా కంపెనీలో—ఉదాహరణకు సుబ్బరాయా సిమెంటు కంపెనీలో—షేర్లు కొందామంటే డబ్బు మిగల్చలేక పోతున్నాను...'

'షేర్ల మాటకేంగాని బావా చీరలూ గట్రా చూద్దాంపద చేనేత వస్త్రప్రదర్శనానికి.'

'వద్దు! అక్కడ చాలా ఖరీదైనవి పెడతారు' అని జంకాడు శర్మ.

'ఖరీదైనవి పెడితే ఏంబావా? ఆ ఖరీదు చీటీవున్న కాగితం మేగా తప్పించి మీతో అంతా కళ్ళపడుకగా చూడొచ్చుగదా? రకరకాల రంగులవీ, డిజైన్లవీ...పద, బావా!'

'ఒనియమం మొదలెట్టావ్. సరే, పద' అని మూలుగుతూ లేచాడు శర్మ.

దారిలో కర్రలవాడొకరయి లెక్క అడిగాడు.

'ఇప్పుడెక్కడికోయ్? పెనారంభిస్తాను. అసలే పెళ్ళిళ్ళతో చిక్కగా ఉంది—' అన్నాడు శర్మ.

'పెళ్ళిళ్ళతో సిక్కేటి బాబూ? నిచ్చెపంలా నిలిచి కాలే ఎండు పేడు ఎత్తేను—'

'పేడు కాదోయి—'

'కావలతే అమ్మగార్ని అడుక్కొంటా. సుంత ఇర కాసుంటే రాగిపెట్టిచ్చేవద్దు'

'అది కాదోయి—'

'ఎవరికైనా ఓపచ్చికర్ర పడుతుంకేదో గాని మీరు మట్టుకు బంగారంలాటి పనుకేసి వాన్నమా. తిరిగి నా కూని గోళన్నప్పుడంగి, ఆయన పోయినప్పుడుకూడా కర్ర పట్టెమంటే.'

'ఓరి నీ యమ్మ కడుపు బంగారం గానూ.' అని వాణ్ణి ఎలాగో వొదుల్చుకునేపరికి తల ప్రాణం తోక్కొచ్చింది.

'నీకు పుణ్యం ఉంటుంది ఇంకెక్కడా అజీతాలగొడవ ఎత్తకు బావా'

'అలాగే' అన్నాడు శర్మ.

పుష్ప సంతోషించింది. అసలు కాన్వెప్పుయా గొడవనుంచి బావ మనస్సు తప్పించడానికే ప్రదర్శనానికలా తెచ్చింది కాని తీరా టౌనుహాలుకి వెళ్ళేటప్పటికి రాబోతే ఏ బాధుండు నటించిందామెకి. బావ 'అలాగే' తుక్కతోకకి జటు.

అక్కడ శర్మతోటి మేస్టర్లు ఒకరిద్దరు కలిశారు. అక్కడున్నంత సేపూ జీతాల గోలే. ఆకలా అనూయలూ కూలిన బ్రతుకులా కనిపించారే మనుష్యులా మెకి. ఆనందాలకి రవ్వంత చోటు లేదా వీరిలో?


ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు.
ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
హైదరాబాదు బ్రాంచి: [illegible] బ్యాంకి బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హిమ్మాయత్‌గంజి పాత పోలీసుస్టేషను ఎదుట

'ఈ చీర అంచు మడు' బావా ఎంత బావుందో!'

'పాతికకి తక్కువుండదు.'

ఈ సంగతి తనకి తట్టనందుకు తిట్టుకుని నోరు మూసుకుంది పుష్ప.

ఆరాత్రి పుష్పకి నిద్రపట్టలేదు. ఒకటే ఉక్కగా ఉంది. పెరట్లోకి వెళ్లింది. ఆకాశంలో చంద్రుడు. మసిమసకనవ్వులు నవ్వే దూరపు ఒంటరి తారలవైపు చూస్తున్నాడు.

అనకొండ గూండాలాటి గదిలో అంతకంటె ఇరుకైన ఆలోచనలతో పచార్లు చేస్తున్న బావ కిటికీగుండా కనిపించాడు.

పుష్ప హృదయం ఎందుకో కరిగిపోయింది.

'పుష్పం!' మెత్తగా పిలిచాడు బావ.

'ఏం భ్రమరం!' అని కిసుక్కున నవ్వింది. కిటికీ దగ్గరికి వెళ్లింది.

'పికిపిల! నీలో ఎప్పుడూ ఎంత ఉత్సాహం! ఠాగోర్ చెప్పినట్టు నాలో వేదనే వేదన; జీవితంలో ఏదో వెలితి వున్నట్టు తోస్తోంది పుష్పం.' అన్నాడు బరువుగా నొక్కుతూ ఆమె తామర తూడులాటి చేతుని.

కిటికీ గజాల్లోనుంచి అతన్ని చూస్తూ తన ప్రియుడే ఖైదులో ఉన్నంత బాధపడింది పుష్ప.

'మూడు వేలు పోస్తామంటూ ఎన్ని సంబంధాలు వచ్చినా తిరగ్గొట్టి ఇలా నీ కోసమే కాచుక్కూచున్నాను పుష్పం, ఒకవంక రెండో మామయ్య తక్కువిచ్చినా ఫర్వాలేదు నన్నే వ్వమంటే చాలు నువ్వు నా చెంతవుంటే, నా బడాయిలూ, నా డబ్బాలూ అన్నీ ఎగిరిపోయాయన్నమాటే.'

నవ్వుకుంది పుష్ప.

'షేక్స్పియరన్నట్టు పుష్పం, నీలో ఆనందం మధువుని నన్ను గ్రోలనీ, ఆనందించడం ఎలాగో పాఠాలు చెప్పు.'

'నేను మేస్టర్ని కాను గా బావా! మేస్టర్ని అయితే ఆనందం ఎక్కడిది? పేస్కేళ్లు హెచ్చు లేదని ఏడుస్తూ కూచోడమే గాని.' అని దబ్బున కొట్టి వెళ్ళిపోయింది పుష్పవతి.

మర్నాడు తండ్రి 'అమ్మాయ్' అని పిలిచాడు కూతురిని.

'ఊఁ'

'ఏమిటి నీ అభిప్రాయం?'

'మా బడాయి కోరు బావ గురించి-'

'ఓ అదా? వట్టి భయస్థుడు నాన్నా, చిన్న చిన్న విషయాలగురించి 'బెంగ' పెట్టుకుని అసలు జీవితంలో సంతోషాన్నే ఎరుగని తెలివి తక్కువవాడు.'

'మాశావా మరి? వాడు మొదటే తెలుసు నువ్వలాటి దద్దమ్మని చేసుకోడానికి ఒప్పుకోవని' అన్నాడు సగర్వంగా.

'అదికాదు నాన్నా.' అంది దృఢంగా పుష్ప.

'ఆఁ?' అని తెల్లబోయాడు తండ్రి గర్వం హారతికర్పూరమై, అనుమానం చాప కింద నీళ్లు కాగా.

'బావ బలహీనుడేగాని చెడ్డవాడు కాడు. ఏవో చదవాలన్న ఆశయం - చదవలేని నిరుత్సాహం; గొప్పవారి స్నేహంకోసం ఆరాటం. డబ్బు కూడబెట్టాలన్న తాపత్రయం - రెంటిలో ఏ ఒకటీ పొందడానికి సామర్థ్యం లేదాయె. అతను కోతలు కోస్తాడంటే, ఈ తీరని కోరికలు తీరినట్టు తృప్తిపడడానికి మాత్రమే...'

'ఇంతకీ ఏమంటావు?-'

'నేనతన్నే చేసుకుంటాను.' అంది తడుముకోకుండా పుష్ప. 'అతని జీవన మరుభూమిలో ఆనందవర్షం కురిపిస్తాను. నా అవసరం లేనివాళ్ళు నాకు వద్దు-' అనికూడా అనాలనుకుంది గాని, సిగ్గుపడి వూరుకుంది.

తర్వాత పుష్ప తండ్రి చెల్లెలితో 'పిల్లలు ఇష్టపడడం మాటకేం గాని అసలు నీకే ఈ సంబంధం యిష్టం లేదనుకుంటాను.' అన్నాడు, పెళ్ళిమాటలు ప్రారంభిస్తూ.

కొడుకు ముఖం చూసింది తల్లి. 'ఇష్టం లేకపోవడానికేముంది లే. వాడికి నచ్చిందిగా. పిల్ల బంగారపు బొమ్మలా వుంది గాని—'

'బొమ్మలా నోరు మూసుకు పడి వుండదు.' తలుపుచాటునుంచి పుష్ప నవ్వు.

'మాశావా దాని విరగబాటు' నవ్వుతూనే అంది శర్మతల్లి.

వాతావరణం చాలా బాగుందనుకున్నాడు శర్మ. 'ఎందుకులే అమ్మా, ఆడవాళ్ళు నోరుమూసుకుని చెప్పినట్టు వినేలా చేసుకోవడం అతి సులభం.' అన్నాడు.

'ఎవరు చెప్పారు బావోయి ఇది? షేక్స్పియరా, టాగూరా?'

'ఎవ్వరూ కాదు, మనమే!'

'శర్మగారి జీవితంలో నూతన శకం.'

★

విన్స్టన్ చర్చిల్ బ్రిటను ప్రధానిగా ఉంటున్నప్పుడు ఒకసారి ఒక పిచ్చాసుపత్రిని తనిఖీ చేయటానికి వెళ్లాడు. ఆ ఆసుపత్రి అధికారులతో మాట్లాడిన తరువాత, అప్పుడే డిశ్చార్జి అయిన ఒక రోగిని కలుసుకుని చర్చిల్ ఎవేవో ప్రశ్న లడిగాడు. రోగి ప్రతి ప్రశ్నకీ నిదానంగా సమాధానం చెప్పాడు. ఆఖరున అతను వెళ్లిపోబోతూండగా చర్చిల్ ఆ రోగికి తానెవరైనదీ తెలుసునో లేదో తెలుసుకోవటానికి చమత్కారంగా నేనెవరో తెలుసా" అనిఅడిగాడు. ఆ రోగి రెండుక్షణాలపాటు చర్చిల్ ని ఎగాదిగా చూసి "తెలీదు" అని పెదిమలుచప్పరించాడు. చర్చిల్ సగర్వంగా చిరునవ్వునవ్వి "నేనే ప్రధాని చర్చిల్ ని. నన్ను గుర్తుపట్టలేదా?" అని అన్నాడు. వెంటనే ఆ రోగి కాస్త పొడిగా నవ్వి "ఓ ముసలాయనా నేను కూడా యిదివరకు నీలాగే "నేనే నెల్సన్ ని" అంటూ తిరిగేవాడిని. ఈ ఆసుపత్రిలో చేరింతరువాత నా తిక్కను పూర్తిగా కుదిర్చేశారు. నువ్వుకూడా వెంటనే యిక్కడ చేరు. నువ్వు చర్చిల్ వో కాదో తేల్చేస్తారు" అని చక్కాపోయాడు!

ఎ. వేణుగోపాల్ రెడ్డి,
బొంబాయి


అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
సబ్బులు




వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.